E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

15 - 04-2025 మంగళవారం | పేజీలు-6 | హైదరాబాద్ | ekaburu.com



2లో

ఎండలు మండుతాయి



## ఎస్సీ వర్గీకరణపై మాట్లాడిన ఏ పార్టీ ముందుకెళ్లలేదు: మంత్రి ఉత్తమ్

**సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణ ను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ అన్నారు.**

**ఈ కబురు,హైదరాబాద్:** సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణ ను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు మాట్లాడారు. తొలుత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ 2లో



## 15న తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం

**ఈ కబురు,హైదరాబాద్:** ఈ నెల 15న కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూభారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారమిచ్చారు.

# రైతు భరోసా కోసం

# భూభారతి పోర్టల్ ప్రారంభం

- 69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి చట్టం అంకితం – వివాదాలు లేని భూములను కానుకగా ఇస్తామని హామీ
- ధరణి చట్టాన్ని తప్పుబట్టిన సీఎం – భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా భూభారతి
- రెవెన్యూ సిబ్బందిపై నమ్మకం – ప్రభుత్వం, ఉద్యోగులు కలిసే విజయానికి మార్గం
- ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు 3500 మందిని ఎంపిక చేయండి కలెక్టర్లకు సీఎం ఆదేశం
- భూ భారతి పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి 69 లక్షల కుటుంబాల రైతులకు అంకితం చేస్తున్నామని వెల్లడి మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు



**ఈ కబురు:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో కుమురంభీమ్ పోరాడితే భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా శిల్పకళావేదికలో ఆయన మాట్లాడారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిందని అన్నారు. సేకరించిన మిగులు భూములను ఇందిరాగాంధీ ప్రభుత్వం పేదలకు పంచిందని చెప్పారు.

**పోర్టల్ ప్రారంభం:**
భూభారతి అనే నూతన భూసంబంధిత డిజిటల్ వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి శిల్పకళావేదిక వేదికగా ప్రారంభించారు. ఇది తరువాయి 2లో



### అంబేద్కర్ ఆలోచనలే మాకు ప్రేరణ.. ఘన నివాళ్లు అర్పించిన సీఎం రేవంత్!

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆలోచనలనే తమకు ప్రేరణ అని చెప్పారు. ఆయన స్పూర్తితో తమ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

2లో



### ఎస్సీ వర్గీకరణపై జీవో విడుదల.. అమల్లోకి వచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టం

**ఈ కబురు, హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణ జీవోను న్యాయ శాఖ విడుదల చేసింది. దీంతో.. తెలంగాణలో నేటి నుంచి ఎస్సీ వర్గీకరణ

## 'గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్' బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలి: సీఎం

**'గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్' బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.**

**ఈ కబురు,హైదరాబాద్:** 'గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్' బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను తరువాయి 2లో





3లో

### కేరళ శంకరన్ నాయర్ గురించి ఆ రాష్ట్రాలు తెలుసుకోవాలి: ప్రధాని మోదీ

### ప్రకృతిని ధ్వంసం చేస్తుండ్రు.. వన్యప్రాణులను చంపుతుండ్రు: ప్రధాని మోదీ

### వక్ఫ్ రూల్స్‌ను కాంగ్రెస్ తమ స్వార్థానికి మార్చేసింది: మోదీ



## ఏప్రిల్ 14 తెలంగాణకు చారిత్రాత్మకమైన రోజు: భట్టి విక్రమార్క

**ఇవాళ (ఏప్రిల్ 14) తెలంగాణకు చారిత్రాత్మకమైన రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూభూరతి పోర్టల్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన భట్టి.. బాబా సాహెబ్ ఆలోచనలకు అనుగుణంగా భూభారతి తెచ్చామన్నారు. సామాన్య రైతులకు అర్థమయ్యేలా భూభారతి తీసుకొచ్చామన్నారు.**

**ఈ కబురు:** గత బీఆర్ఎస్ సర్కార్ 24 లక్షల ఎకరాల హక్కులను కాలరాసిందని ఆరోపించారు భట్టి. ధరణి రైతుల పాలిటి శాపంగా మారింది. రైతుల ఆత్మగౌరవాన్ని ధరణితో తాకట్టు పెట్టారు. ధరణి సమస్యలను ప్రస్తావించినా గత ప్రభుత్వం పట్టించుకోలె. ధరణితో ఎంతో మంది రైతులు కన్నీళ్లు పెట్టారుధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పినం. భూమి అంటే నమ్మకం, ఆత్మ గౌరవం. ప్రజలకు పనికొచ్చే చట్టం తెస్తామన్నాం..చెప్పినట్టు చేశాం. హక్కులు కోల్పోయిన రైతులకు హక్కులు కల్పించేందుకు భూ భారతి తెచ్చాం. భూ భారతిని ప్రజలకు అంకితం చేస్తున్నం.

పదేళ్లలో అసైన్ మెంట్ కమిటీలు లేవు. అసైన్ మెంట్ కమిటీని పునురుద్ధరిస్తాం. ఏళ్లుగా సాగు చేసుకుంటున్న వారికి పట్టాలిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ప్రజలు నమ్ముతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం చట్టాలు తెస్తుంది కానీ పాలకుల కోసం కాదు. గత సర్కార్ హయాంలో తహసీల్దార్ పై పెట్రోల్ పోసి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. భూమికి, రైతులకు విడదీయలేని బంధం ఉంది ఆ బంధం అలాగే ఉంచాలి. మొదటి సారి రైతులకు పట్టాలిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని భట్టి అన్నారు.



2లో

### అంబేద్కర్ మదిలో 'హైదరాబాద్'.. కలకత్తా, ముంబైలను కాదంటూ..

## ఆయన ముందు చూపు వల్లే తెలంగాణ ఏర్పడింది.. కేటీఆర్

**ఈ కబురు, హైదరాబాద్:** తెలంగాణ భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వ్యక్తిత్వం, నాయకత్వం, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను కొనియాడారు. అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ తీసుకున్న కీలక నిర్ణయాల వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు. ఆయన ఆలోచన నాయకత్వం వల్లే మనకు ఈరోజు తెలంగాణ లభించింది. అంబేద్కర్ కారణంగానే మనకు అత్యుత్తమ రాజ్యాంగం లభించిందని అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో ముందుచూపుతో కూడినవని, అందుకే ఈ దేశంలో ప్రజాస్వామ్యం పటిష్టంగా నిలిచిందని పేర్కొన్నారు.



**ఎస్సీ వర్గీకరణ అమలు.. తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ..**
ఈ సందర్భంలో సుప్రీంకోర్టు ఇటీవల తమిళనాడులో గవర్నర్ వ్యవహారంపై ఇచ్చిన తరువాయి 2లో

## ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదంతోనే ఇందిరమ్మ ఇళ్లు

**జిల్లా ఇన్‌ఛార్జి ఆమోదించిన తర్వాతే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలు ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు.**

**భూ భారతిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి**
**మండల సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరుకావాలి**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం**



**సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాంతికుమారి, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భూమి సునీల్ కుమార్, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, వేం నరేందర్‌రెడ్డి**

**ఈ కబురు, హైదరాబాద్:** జిల్లా ఇన్‌ఛార్జి ఆమోదించిన తర్వాతే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలు ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. గ్రామ కమిటీలు ఆమోదించిన లబ్ధిదారుల పేర్ల జాబితాను మండల స్థాయి కమిటీలు పరిశీలించి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి పంపి.. ఆమోదం పొందాలని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ సక్రమంగా జరిగేలా పర్యవేక్షించేందుకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీలు, కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రి మధ్య సమన్వయకర్తగా ప్రత్యేక అధికారి వ్యవహరిస్తారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సోమవారం నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో తరువాయి 2లో

# రైతు భరోసా కోసం భూభారతి పోర్టల్ ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

రైతులకు భూముల వివరాలపై ఖచ్చితమైన సమాచారం, సరిహద్దులు, రిజిస్ట్రేషన్ వంటివి అందించనుంది.

రెవెన్యూ సిబ్బందిని కేసీఆర్ అవమానించారు : కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అధ్యయనం చేసి భూ చట్టాలను చేసిందని కానీ, గత పాలకులు ఉన్న పళంగా మంచి చట్టాన్ని రద్దు చేసి ధరణి తీసుకొచ్చారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని, అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాల రైతులకు అంకితం చేస్తున్నామని వెల్లడించారు. రెవెన్యూ సిబ్బందిని గత సీఎం కేసీఆర్ ఎన్నో రకాలుగా అవమానించారని, రెవెన్యూ సిబ్బంది అంటే ప్రజలను దోచుకునే వారిగా చిత్రీకరించారని ఆరోపించారు. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారని, గ్రామాల్లో రైతుల సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను తొలగించారని విమర్శించారు.

**భూ భారతి పోర్టల్**

ప్రభుత్వం, అధికారులు వేర్వేరు కాదు : కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, ధరణిని బంగాళాఖాతంలో వేస్తుందని ఆనాడే చెప్పామని రేవంత్ గుర్తు చేశారు. రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నానని, రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి తాను పూర్తి వ్యతిరేకమని, వారిని ఈ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని తెలిపారు. రైతుల హక్కులు కాపాడేందుకు అహర్నిశలు కృషి చేసిన రెవెన్యూ ఉద్యోగులు కూడా ఉన్నారని, ప్రభుత్వం, అధికారులు వేర్వేరు కాదని, రెవెన్యూ సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి మనిషికి ఆధార్ వలే ప్రతి భూమికి భూధార్ తెస్తామని, ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేద్దామని తెలిపారు. వివాదాలు లేని భూములను రైతులకు కానుకగా ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. భూభారతిపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని తెలిపారు.



"రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నా. ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులను నిర్ణయిస్తాం. ప్రతి భూమిని కచ్చితంగా కొలతలు వేసి, హద్దులు వేసి రైతులకు ఇస్తాం. వివాదాలు లేని భూములను రైతులకు కానుకగా ఇస్తాం." రేవంత్ రెడ్డి, సీఎం

ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు 3500 మందిని ఎంపిక చేయండి కలెక్టర్లకు సీఎం ఆదేశం కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశం భూభారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాలని సూచన

ఈ కబురు : భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సీఎం రేవంత్ కలెక్టర్లను వివరించారు. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమావేశం ముగిసింది. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని, జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలని, ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని ఆదేశించారు.

తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని, నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించండని అన్నారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని, ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు.

## 'గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్' బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలి: సీఎం

**మొదటి పేజీ తరువాయి**

ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు.

సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కంపెనీలు, అగ్రిగేటర్లను సమన్వయం చేసేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ నెల 25 నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు. మే డే రోజున చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.



## అంబేద్కర్ ఆలోచనలే మాకు ప్రేరణ.. ఘన నివాళ్లు అర్పించిన సీఎం రేవంత్!

**ఈ కబురు:** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలనే తమకు ప్రేరణ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి సీఎం ఘన నివాళులు అర్పించారు.

**ప్రపంచానికి ఆదర్శం..**

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య, రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు.



## ఎస్సీ వర్గీకరణపై జీవో విడుదల.. అమల్లోకి వచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టం

**మొదటి పేజీ తరువాయి**

అమల్లోకి వచ్చింది. ఏప్రిల్ 8న ఎస్సీ వర్గీకరణ బిల్లును గవర్నర్ ఆమోదించారు. మూడు గ్రూపులుగా 56 ఎస్సీ కులాల విభజన జరిగింది. గ్రూప్‌ఏలో ఉన్నవారికి ఒక శాతం రిజర్వేషన్ వర్తింపు, గ్రూప్‌బీలో ఉన్నవారికి 9 శాతం రిజర్వేషన్లు, గ్రూప్‌సీలో ఉన్నవారికి 5 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని నోటిఫికేషన్ తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఈ గెజిట్ నోటిఫికేషన్ ను విడుదల చేశారు. 59 ఎస్సీ కులాలు, ఉప కులాలకు 15 శాతం రిజర్వేషన్లను సిఫారసు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉండగా, ఇందులో సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అత్యంత వెనుకబడిన, ఇంతవరకు పట్టించుకోని 15 షెడ్యూల్డ్ కులాలను కమిషన్ గ్రూప్-1 కేటగిరీలోకి చేర్చింది. వీరి జనాభా మొత్తం ఎస్సీల్లో 3.288 శాతం ఉండడంతో వారికి ఒక (1)శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సిఫారసు చేసింది. ఎస్సీల్లో మధ్యస్తంగా లబ్ధి పొందిన 18 షెడ్యూల్డ్ కులాలను గ్రూప్-2లో చేర్చింది. ఎస్సీల్లో వీరి జనాభా 62.748 శాతం ఉండగా, వారికి 9% రిజర్వేషన్ కల్పించాలని సిఫారసు చేసింది. మెరుగైన ప్రయోజనం పొందిన 26 షెడ్యూల్డ్ కులాలను గ్రూప్-3లో చేర్చింది. ఎస్సీ జనాభాలో 33.963% ఉన్న వీరికి 5% రిజర్వేషన్ ఇవ్వాలని సిఫారసు చేసింది.

సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణను దేశంలోనే అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. నిరుడు ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. అదే రోజు వర్గీకరణను అమలు చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. 2024 అక్టోబర్ లో వర్గీకరణపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్ చైర్మన్ గా ప్రభుత్వం వన్ మెన్ కమిషన్ ను నియమించింది. ఎస్సీ ఉప కులాల అంతటా సామాజిక ఆర్థిక సూచికలను అధ్యయనం చేసే పనిని కమిషన్ చేపట్టింది. అన్ని జిల్లాల్లో పర్యటించి వర్గీకరణపై సలహాలు, సూచనలు స్వీకరించింది.

వర్గీకరణపై కమిషన్ కు 8,600 కంటే ఎక్కువ ప్రతిపాదనలు అందగా, జనాభా, అక్షరాస్యత , ఉద్యోగాలు, ఉన్నత విద్యలో ప్రవేశాలు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం , రాజకీయ భాగస్వామ్యం, తదితర అంశాలపై కమిషన్ అధ్యయనం చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 3న ప్రభుత్వానికి తుది రిపోర్ట్ ను కమిషన్ అందజేసింది. అనంతరం వివిధ సంఘాలు లేవనెత్తిన సందేహాలను పరిష్కరించడానికి కమిషన్ టర్మ్ ను ఒక నెలపాటు ప్రభుత్వం పొడిగించింది.

## ఎస్సీ వర్గీకరణపై మాట్లాడిన ఏ పార్టీ ముందుకెళ్లలేదు: మంత్రి ఉత్తమ్

**మొదటి పేజీ తరువాయి**

వర్గీకరణకు సంబంధించిన జీవో విడుదల చేసి మొదటి కాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందించామన్నారు. "ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో అన్ని పార్టీల వారు మాట్లాడారు. కానీ ఏ పార్టీ కూడా దీన్ని ముందుకు తీసుకెళ్లలేదు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక ప్రక్రియను వేగవంతం చేశాం. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాం. కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయి.. వాటిని ఎంతో అధ్యయనం చేశాం'' అని తెలిపారు.

ఇవాళ్టి నుంచి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదన్నారు. "ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. కొన్నివేల విజ్ఞప్తులు అందుకుని అధ్యయనం చేశాం. విద్య, ఉద్యోగాల్లో ఇకపై ఇచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుంది. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నాం''అని రాజనర్సింహ తెలిపారు.

## ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదంతోనే ఇందిరమ్మ ఇళ్లు

**మొదటి పేజీ తరువాయి**

భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, వేసవి తాగునీటి ప్రణాళికపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "భూ భారతి, ఇందిరమ్మ ఇళ్ల గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి.. పక్కాగా అమలుకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. గతంలో ఉమ్మడి జిల్లాలకు నియమితులైన సీనియర్ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలి. జిల్లా కలెక్టర్లతో కలిసి పర్యవేక్షించాలి. ఇళ్ల మంజూరులో ఏ దశలోనూ ఎవరూ ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దు. ఎక్కడైనా అనర్హులకు కేటాయిస్తే మండల స్థాయి కమిటీ, ప్రత్యేకాధికారిపై చర్యలు ఉంటాయి. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించినందువల్ల జనాభా ప్రాతిపదికన గ్రామాలకు హేతుబద్ధంగా ఇవ్వాలి. నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

**'భూ భారతి'ని అధ్యయనం చేయాలి..**

భూ భారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉన్న విషయాన్ని వారికి వివరించాలి. భూ భారతి పైలట్ ప్రాజెక్టు సదస్సులను నారాయణపేట జిల్లా మద్దూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారు. ఆయా మండల కేంద్రాల్లో జరిగే సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరు కావాలి. ఈ మండలాల్లోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో సదస్సులు నిర్వహించాలి. వాటికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రులు హాజరవుతారు.

**తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు..**

వేసవి కాలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. నీటిపారుదల, తాగునీటి సరఫరా, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి. కలెక్టర్ కార్యాలయంలో డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసి.. ప్రతి గ్రామంలో తాగునీటి వనరులు, సరఫరా వివరాలను నిత్యం పర్యవేక్షించాలి. సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలి. కోయ గూడేలు, చెంచు పెంటలు, ఇతర గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాల్లో మోటార్లు కాలిపోయినా లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే సీఎస్‌కు కలెక్టర్లు సమాచారం అందజేయాలి. వాటిని యుద్ధప్రాతిపదికన పరిష్కరించే ఏర్పాట్లను సీఎస్ చేయాలి'' అని ఆదేశించారు.

## అంబేద్కర్ మదిలో 'హైదరాబాద్'.. కలకత్తా, ముంబైలను కాదంటూ..

**నేడు (ఏప్రిల్ 14) అంబేద్కర్ జయంతి. దేశంలోని దళితుల అభ్యున్నతికి పాటు పడిన అంబేద్కర్‌కు హైదరాబాద్‌పై ప్రత్యేక అభిప్రాయం ఉంది. అప్పట్లో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని అంబేద్కర్ సూచించారు. కొంతకాలం దీనిపై చర్చ జరిగింది. అయితే మారిన కాలంతో పాటు చోటుచేసుకున్న పరిణామాలతో ఈ అంశం కొంతమేరకు మరుగున పడింది.**

**ఈ కబురు, హైదరాబాద్:**

భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి రెండో రాజధాని అవసరమనే ఆలోచనను 1950వ దశకంలో తన పుస్తకం 'థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్'లో ప్రతిపాదించారు. ఈ పుస్తకంలో ఆయన దేశానికి రెండో రాజధాని అవసమని పేర్కొన్నారు. తద్వారా ఉత్తరదక్షిణ ఉద్రిక్తతలను తొలగించేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఒక్క రాజధాని భారతదేశానికి సరిపోతుందా? అని అంబేద్కర్ ప్రశ్నించారు. దేశ రెండో రాజధానిగా కలకత్తాను ఎంచుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

కలకత్తా టిబెట్‌కు సమీపంలో ఉందని, అలాగే ముంబై సముద్ర తీరంలో ఉండటం వల్ల అది కూడా రెండో రాజధానిగా సురక్షితం కాదని అంబేద్కర్ భావించారు. ఈ దశలో చివరగా ఆయన హైదరాబాద్ ను ఎంచుకున్నారు. ఈ ప్రాంతపు భౌగోళిక స్థానం దేశంలోని అన్ని దిశల నుంచి సమాన దూరంలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని అంబేద్కర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌సికింద్రాబాద్ బొలారం ప్రాంతాలను చీఫ్ కమిషనర్ ప్రావిన్స్‌గా ఏర్పాటు చేసి, భారతదేశ రెండో రాజధానిగా



చేయాలని అంబేద్కర్ నాడు సిఫారసు చేశారు.

అంబేద్కర్ ఈ సూచనను భాషాపరమైన రాష్ట్రాలు ఏర్పడకముందే, అంటే 1960కి ముందు చేశారు. అయితే నేడు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో భాగంగా ఉంది. రాష్ట్ర విభజన సమయంలో రెండో రాజధాని వాదన వినిపించింది. కాగా అంబేద్కర్ నాగ్పూర్‌ను రెండో రాజధానిగా పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని పలువురు విశేషంగా చెబుతుంటారు. అంబేద్కర్ 1956లో నాగపూర్‌లో బౌద్ధమతాన్ని స్వీకరించి, లక్షలాది మందిని కుల వివక్ష నుంచి విముక్తి చేసే చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.

## ఎండలు మండుతాయి

**హైదరాబాద్:** రాష్ట్రంలో రానున్న రెండ్రోజులు సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఒకటి నుంచి మూడు డిగ్రీల మేర అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని పేర్కొంది.

కోస్తా ఆంధ్ర తీరం, యానాం పరిసరాలలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, ఇది సముద్రమట్టం నుంచి సగటున 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రెండ్రోజులు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. రాష్ట్రానికి తూర్పు ప్రాంతంలోని జిల్లాల్లో వడగాలులు వీచేఅవకాశం ఉందని తెలిపారు.

## ఆయన ముందు చూపు వల్లే తెలంగాణ ఏర్పడింది.. కేటీఆర్




**మొదటి పేజీ తరువాయి**

తీర్పును ప్రస్తావించిన కేటీఆర్, సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది.. రాజ్యసభ, లోకసభ, అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. తమిళనాడు ప్రభుత్వం పంపిన బిల్లులను గవర్నర్ అమలు చేయాల్సిందేనని తీర్పు వెలువడిందని వివరించారు. అలాగే, ఇదే పరిస్థితి తెలంగాణలోనూ ఉందని, మన దగ్గర కూడా గవర్నర్ బిల్లులను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైన మోడీ దగ్గర నుండి క్లియరెన్స్ రాలేదని బిల్లులను ఆపేయడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధం అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఈ విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు.

## బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన

# మహనీయుడు అంబేద్కర్ : కొండా రవిగౌడ్

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండా రవిగౌడ్ అన్నారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నానక్ రాంగూడలో ఘనంగా నిర్వహించారు. కొండా రవిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కొండా రవిగౌడ్ ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నేటి యువత నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నానక్ రాంగూడ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.


అంబేద్కర్ కు నివాళి అర్పిస్తున్న కొండా రవిగౌడ్ తదితరులు

# ఉక్రెయిన్‌పై రష్యా దాడి భయంకరమైన విషయం:

**ఉక్రెయిన్‌లోని సుమీ నగరంపై రష్యా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడం ఓ భయంకరమైన విషయం అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు.**



**ఈ కబురు,వాషింగ్టన్:**
ఉక్రెయిన్‌పై రష్యా చేసిన క్షిపణి దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. ఇది చాలా భయంకరమైన చర్య అని..అసలు యుద్ధమే ఓ భయంకరమైన విషయం అని అన్నారు. పుతిన్ తప్పు చేస్తున్నాడని తాను ఇప్పటికే చెప్పినప్పటికీ ఈ దాడులు మరింత దారుణమని అన్నారు. దాడులపై అమెరికా జాతీయ భద్రతా మండలి స్పందిస్తూ.. ఇలాంటి విధ్వంసం జరుగుతుంది కాబట్టే రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడానికి ట్రంప్ తీవ్రంగా కృషి చేస్తున్నారని పేర్కొంది. యుద్ధం వల్ల ఎటువంటి నష్టాలు కలుగుతాయో ఈ దాడుల వల్ల మరోసారి నిరూపితమయ్యిందని తెలిపింది.

కాగా యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి అమెరికా అధ్యక్ష రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ రష్యాకు వెళ్లిన రెండు రోజుల అనంతరం ఈ దాడులు జరగడం గమనార్హం. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సౌదీ వేదికగా రష్యాతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉక్రెయిన్ అంగీకరించగా.. మాస్కో కూడా సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. అయినప్పటికీ దాడులను కొనసాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై ట్రంప్ మండిపడ్డారు. కీవ్‌తో కాల్పుల విరమణ అంశాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ కావాలనే సాగదీస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. వాషింగ్టన్ మధ్యవర్తిత్వాన్ని మాస్కో తారుమారుచేస్తోందని ఆరోపించారు.

ఆదివారం ఉక్రెయిన్‌లోని సుమీ నగరంపై మాస్కో బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడిలో 34 మంది మృతి చెందారు. 117 మంది క్షతగాత్రులయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. స్థానిక కాలమానం ప్రకారం 10.15 గంటలకు రష్యాకు చెందిన రెండు బాలిస్టిక్ క్షిపణులు సుమీ నగరాన్ని తాకాయి. క్రైస్తవులు పర్వదినంగా జరుపుకొనే 'పామ్ సండే' రోజునే ఈ దాడి జరగడం గమనార్హం. ఈ దాడుల నేపథ్యంలో ఉక్రెయిన్‌కు వచ్చి.. ప్రజలు ఎలా ఇబ్బందులు పడుతున్నారో చూడాలని జెలెన్‌స్కీ ట్రంప్‌ను కోరారు.



# అమెరికాకు కీలక

## ఎగుమతులు నిలిపేసిన చైనా..!

**చైనా కొన్ని రకాల అరుదైన ఖనిజాలు, మాగ్నెట్ల ఎగుమతులను నిలిపివేసింది. దీంతో అమెరికా కంపెనీలపై ప్రతికూల ప్రభావం పడనుంది.**

**ఈ కబురు:** అమెరికా చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమైంది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతో పశ్చిమ దేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్లు కంపెనీలకు సమస్యలు ఎదురుకానున్నాయి.

ఎగుమతులకు సంబంధించిన నిబంధనలను చైనా రూపొందిస్తోంది. అప్పటి వరకు చైనా పోర్టుల నుంచి మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేశారు. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే కొన్ని కంపెనీలకు శాశ్వతంగా వీటి సరఫరా నిలిచిపోనుంది.

**చైనా నుంచి దిగుమతులే కీలకం..**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్య యుద్ధానికి ప్రతి స్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి బీజింగ్ వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం టారిఫ్‌లను ట్రంప్ విధించారు. వీటిని కాకుండా పర్మినెంట్ మాగ్నెట్ల, ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేశారు. ఈ లోటును భర్తీ చేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముదిరితే ఇలాంటి చర్యలు చేపడతామని బీజింగ్ ఎప్పటి నుంచో హెచ్చరిస్తోంది.

**ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలపై..**
చైనా తాజాగా చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపై ఉండనుంది. కీలక ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్‌లో చైనా తనకున్న శక్తిని ఆయుధంగా వాడుతోంది. దీంతోపాటు ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మార్టిన్, టెస్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు.

## పేదలను దోపిడీ చేసిన వాళ్లను మోదీ వదిలిపెట్టరు.. ఛోక్సీ అరెస్టుపై కేంద్రమంత్రి స్పందన



**బెల్జియంలో మెహుల్ ఛోక్సీని అరెస్టు చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి స్పందించారు.**

**ఈ కబురు:** పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.వేల కోట్లు మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ బెల్జియంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రి పంకజ్ చౌధరీ స్పందించారు. విదేశాలకు పారిపోయిన వారిని పట్టుకొస్తామని ప్రధాని మోదీ వాగ్దానం చేశారని, ఆ హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. పేదలను దోపిడీ చేసిన వాళ్లను మోదీ వదిలిపెట్టరని తెలిపారు.

మెహుల్ ఛోక్సీని అరెస్టు చేయడం గొప్ప విజయమని అభివర్ణించారు. భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. గత శనివారమే ఛోక్సీని అరెస్టు చేయగా.. ప్రస్తుతం అతడు జైల్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, అనారోగ్య కారణాల రీత్యా అతడు వెంటనే బెయిల్‌కు దరఖాస్తు చేసుకొనే అవకాశాలు ఉన్నాయి. అరెస్టు నేపథ్యంలో సీబీఐ, ఈడీ అధికారులు ఛోక్సీ అప్పగింతకు బెల్జియంను అభ్యర్థించనున్నాయి. ఇటీవలే 26/11 దాడుల కుట్రదారు తహవ్వుర్ రాణాను భారత్ అమెరికా నుంచి రప్పించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ ఛోక్సీ అరెస్టుకు ప్రాధాన్యం సంతరించుకుంది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను దాదాపు రూ.13 వేల కోట్లకు పైగా మోసం చేశారని 2018లో ఆరోపణలు వెల్లువెత్తిన అనంతరం ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) దేశం విడిచి పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వాబార్బుడాకు వెళ్లగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ఛోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకున్నాడని గత నెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది.



## కేరళ శంకరన్ నాయర్ గురించి ఆ రాష్ట్రాలు తెలుసుకోవాలి: ప్రధాని మోదీ

**స్వాతంత్ర్య సమరయోధుడు శంకరన్ నాయర్‌ను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై మోదీ విమర్శలు చేశారు.**

**ఈ కబురు:** దేశం కోసం పోరాడిన ఎందరినో కాంగ్రెస్ పట్టించుకోలేదని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. కేరళకు చెందిన న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు చెట్టూర్ శంకరన్ నాయర్ ను ఉద్దేశించి ఆయన స్పందించారు.

''డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ధైర్యవంతుడైన జాతీయవాది అయిన శంకరన్ నాయర్‌ను పక్కనపెట్టింది. హరియాణా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లోని ప్రతి బిడ్డ శంకరన్ నాయర్ గురించి తెలుసుకోవాలి'' అని మోదీ అన్నారు. హస్తం పార్టీ వారసత్వ రాజకీయాల్లోనే నిమగ్నమైపోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కొందరు గొప్ప వ్యక్తులను నిర్లక్ష్యం చేసిందని వారిలో శంకర్ నాయర్ కూడా ఒకరని భాజపా నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా స్పందన వచ్చింది. 1919 జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత వైస్రాయ్ కార్యనిర్వాహక మండలికి నాయర్ రాజీనామా చేశారు.

ఇదే అంశంపై ఇదివరకు సినీ నటుడు అక్షయ్ కుమార్ స్పందించారు. రాజకీయ నాయకులు 'కేసరి 2' ని ఉద్దేశించి చేసే కామెంట్స్ గురించి తాను మాట్లాడాలనుకోవడం లేదన్నారు. ''నేను చరిత్రకారుడిని కాదు. నటుడిని మాత్రమే. ఈ సినిమాపై ఎవరెవరో చెప్పే మాటలు వినాలనుకోవడం లేదు. మేము గొప్ప సినిమాను ప్రజలకు అందించాలనుకుంటున్నాం. అలాగే ఈ చిత్రాన్ని పుస్తకం ఆధారంగా తెరకెక్కించాం. జలియన్ వాలాబాగ్‌పై ఎన్నో కథలు విన్నాం. అన్ని విషయాల గురించి తెలుసుకున్న తర్వాతే దీన్ని రూపొందించాం. మా తాతయ్య ఈ ఊచకోతకు ప్రత్యక్ష సాక్షి. ఆయన చిన్నప్పటినుంచి దీని గురించి నాకు ఎన్నో కథలు చెప్పారు. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. అందుకే ఈ సినిమాలో భాగం కావాలనుకున్నాను'' అని తెలిపారు. అక్షయ్ ఈ సినిమాలో శంకరన్ నాయర్ పాత్రలో నటించారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన న్యాయవాదిగా కనిపించనున్నారు.

## ప్రకృతిని ధ్వంసం చేస్తుండ్రు.. వన్యప్రాణులను చంపుతుండ్రు : ప్రధాని మోదీ

**అడవుల్లో బుల్డోజర్లు నడపడంలో బిజీ ఉన్నరు**
**ప్రజలకు ఇచ్చిన హామీలు మరచిపోయిండ్రు**
**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోదీ ఫైర్**

**ఈ కబురు,ఢిల్లీ:**
కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హర్యానా యమునా నగర్ ర్యాలీలో ప్రధాని కాంగ్రెస్ పార్టీపై, తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. 'ప్రకృతిని ధ్వంసం చేయడం, వన్యప్రాణులను చంపడంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉంది. అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ సర్కార్ బిజీగా ఉంది. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే.. వాళ్లు అటవీ సంపదను నాశనం చేస్తున్నారు. గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారు' అని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడమే ముఖ్యమని అన్నారు. కానీ తాము మాత్రం కొత్తగా అడవులను సిద్ధ చేసేందుకు కష్టపడుతున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ ఉన్న అడవిని నాశనం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ విధానం విధ్వంసం చేయడమేనని పేర్కొన్నారు. 'ప్రభుత్వాన్ని నడపడంలో రెండు మోడళ్లున్నాయి.. కుర్చీ గురించే వాళ్లు ఆలోచిస్తరు.. మేం సత్యమార్గంలో పయనించే వాళ్లం.. అంబేద్కర్ మార్గంలో పనిచేస్తున్న వాళ్లం' అని ప్రధాన మంత్రి అన్నారు..

## వక్ఫ్ రూల్స్‌ను కాంగ్రెస్ తమ స్వార్థానికి మార్చేసింది: మోదీ

**అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటోందని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు.**

**ఈ కబురు:** వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు.

హరియాణాలోని హిస్సార్ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో ప్రధాని మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటూ.. ఆయన పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు.

పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్‌స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# బంగారం తగ్గిందోచ్...
# గోల్డ్ స్పీడ్‌కు బ్రేక్!

**వరుసగా ఐదు రోజులుగా దూసుకెళ్తున్న పసిడి ధరలకు బ్రేక్ పడింది. దేశంలో బంగారం ధరలు నేడు కాస్త దిగొచ్చాయి. స్వల్పంగా రూ.150-రూ.160 మేర తగ్గుదల నమోదైంది. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి.**

**నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఇప్పుడు తెలుసుకుందాం.**
హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 87,550 వద్ద, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 95,510 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు వరుసగా రూ.150, రూ.160 చొప్పున తగ్గాయి.



**వెండి ధరల్లోనూ మార్పు**
దేశవ్యాప్తంగా వెండి ధరల్లోనూ నేడు స్వల్ప తగ్గుదల నమోదైంది. క్రితం రోజుతో పోలిస్తే వెండి ధర కేజీకి రూ.100 క్షీణించింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ రూ.1,09,900 వద్ద ఉండగా ఢిల్లీలో రూ. 99,900 వద్దకు దిగివచ్చింది.

దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.95,660 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,700 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.160, రూ.150 చొప్పున తగ్గుదలను నమోదు చేశాయి.

చైన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 87,550 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 95,510 వద్దకు వచ్చాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున క్షీణించాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి.

# సుంకాల యుద్ధంలో విజేతలుండరు: జిన్‌పింగ్

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల చర్యలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్న నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇతర దేశాల సహకారం కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆగ్నేయాసియాలో పర్యటనలో భాగంగా సోమవారం వియత్నాం వెళ్లిన ఆయన వాణిజ్య, సుంకాల యుద్ధంలో విజేతలుండరని వ్యాఖ్యానించారు.**

ప్రపంచంలోనే భారీగా ఎగుమతులు చేస్తున్న దేశాల సరసన ఉన్న చైనాకు ట్రంప్ సుంకాల ప్రభావం అధికంగా ఉంటుంది. తాజాగా ట్రంప్ ఫోన్లు, కంప్యూటర్లు వంటి కొన్ని వస్తువులను సుంకాల నుంచి మినహాయించినప్పటికీ, రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాపై సుంకాలు తీవ్ర పరిణామాలను చూపుతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. యూఎస్ చైనాపై 145% సుంకాలను అమలు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో చైనా కూడా వెనక్కి తగ్గకుండా యూఎస్‌పై 125 శాతం సుంకాలు ప్రకటించింది.

**సూపర్ పవర్‌గా చైనా**
ఈ నేపథ్యంలో ఆగ్నేయాసియాలోని వియత్నాంలో షీ జిన్‌పింగ్ పర్యటన ఆసక్తికరంగా మారింది. వియత్నాంపై కూడా యూఎస్ అధిక సుంకాలను అమలు చేస్తున్నట్లు తెలిపింది. 'ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రపంచంపై అమలు చేస్తున్న విధానానికి విరుద్ధంగా బాధ్యతాయుతమైన సూపర్ పవర్‌గా చైనా అవతరిస్తుంది' అని సింగపూర్‌కు చెందిన ఐఎస్ఈఏఎస్‌యూసోఫ్ ఇషాక్ ఇన్‌స్టిట్యూట్ విజిటింగ్ ఫెలో గుయెన్ ఖాక్ గియాంగ్ అన్నారు.



**వాణిజ్య విధానాలు కాపాడుకోవాలి..**
ఎగుమతులపై అమెరికా వాణిజ్య విధానాల వల్ల కలిగే నష్టాలను భర్తీ చేసుకోవడానికి చైనా ఇతర దేశాల సహకారాన్ని కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. వియత్నాం, చైనా అధికారిక మీడియాలో సంయుక్తంగా ప్రచురితమైన సంపాదకీయంలో షీ జిన్‌పింగ్ 'వాణిజ్య యుద్ధం లేదా సుంకాల యుద్ధంలో విజేతలు ఉండరు' అని రాశారు. ఇరు దేశాలు బహుళ వాణిజ్య వ్యవస్థను, స్థిరమైన ప్రపంచ పారిశ్రామిక, సరఫరా గొలుసులను కాపాడుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రెండు రోజుల పాటు వియత్నాంలోనే జిన్‌పింగ్ ఉండనున్నారు.

**ఎలా తప్పించుకోవాలి..**

**జిన్‌పింగ్ పర్యటనను టారిఫ్‌ల ప్రకటన కంటే ముందుగానే ప్లాన్ చేసినప్పటికీ ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన చైనా, అమెరికా మధ్య సుంకాల పోరు కారణంగా ఇది ప్రాధాన్యత సంతరించుకుంది. జిన్‌పింగ్ వియత్నాం, మలేషియా, కంబోడియా పర్యటన ట్రంప్ నుంచి చైనా ఎలా తప్పించుకోగలుగుతుందనే అంశంపైనే సాగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2013లో జిన్‌పింగ్ చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వియత్నాంలో కేవలం రెండుసార్లు మాత్రమే పర్యటించారు. 2023 డిసెంబర్లో చివరిసారిగా సందర్శించిన ఆయన వియత్నాంకు వెళ్లడం ఇది మూడోసారి.**

# మా దగ్గర ఉంది.. మీకు ఇస్తామండి..

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన వద్ద ఉన్న మిగులును కేంద్రానికి బదిలీ చేయడం పరిపాటిగా మారింది. 2025 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వానికి భారీగానే ఆర్‌బీఐ డివిడెండ్ రూపంలో ముట్టజెప్పిందని ఆర్థికవేత్తలు తెలుపుతున్నారు. గడిచిన ఏడాదిలో ఆర్‌బీఐ కేంద్రానికి ఇచ్చిన మొత్తం ఏకంగా రూ.2.5 లక్షల కోట్లకు మించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. గత ఏడాది రికార్డు చెల్లింపులతో పోలిస్తే 2026 ఆర్థిక సంవత్సరంలోనూ అంతకుమించి సుమారు రూ.3.5 లక్షల కోట్లు ఇచ్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. అసలు ఆర్‌బీఐకి ప్రధాన ఆదాయవనరుగా ఉన్న మార్గాలేమిటో తెలుసుకుందాం.**




## మితిమీరిన నగదు బదిలీతో నష్టాలేంటి..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నుంచి ప్రభుత్వానికి మిగులు బదిలీ అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ప్రతికూల ప్రభావాలను కూడా కలిగిస్తుంది.

- **మిగులు బదిలీ కోసం ఆర్‌బీఐ తన ఆకస్మిక నిల్వలను(కంటింజెన్సీ రిజర్వులు) వాడుకునే ప్రమాదం ఉంది. ఇది ఆర్థిక సంక్షోభాలకు సమర్థవంతంగా స్పందించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.**
- **ప్రతిసారి పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి మిగులు బదిలీ చేస్తుంటే కేంద్రం డిమాండ్‌కు ఆర్‌బీఐ ప్రభావితమవుతుందనే భావన కలుగుతుంది. ఇది దాని స్వయంప్రతిపత్తి, విశ్వసనీయతను దెబ్బతీస్తుంది.**
- **మిగులు బదిలీలు తక్షణ ఆర్థిక ఉపశమనాన్ని అందించినప్పటికీ అవి స్థిరమైన ఆదాయ-ఉత్పాదక చర్యలను అమలు చేయకుండా ప్రభుత్వాన్ని నిరుత్సాహపరుస్తాయి. ఇది దీర్ఘకాలిక ఆర్థిక సవాళ్లకు దారితీస్తుంది.**
- **ప్రభుత్వ వ్యయానికి అధికంగా నిధులు సమకూర్చడానికి నగదు బదిలీలను ఉపయోగిస్తే ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు దారితీస్తుంది.**

## లిక్విడిటీ ఆపరేషన్స్

పెద్ద ఎత్తున లిక్విడిటీ కార్యకలాపాల ద్వారా వచ్చే వడ్డీ రిజర్వ్ బ్యాంక్‌కు ప్రధాన ఆదాయ వనరుగా ఉంటుంది. లిక్విడిటీ అడ్జస్ట్‌మెంట్ ఫెసిలిటీ (ఎల్‌ఏఎఫ్) కింద రెపో ఆపరేషన్ల ద్వారా బ్యాంకులకు నిధులు ఇస్తుంది. బ్యాంకులు ప్రభుత్వ సెక్యూరిటీలను తాకట్టు పెట్టి ఆర్‌బీఐ నుంచి అప్పు తీసుకుంటాయి. ఆర్‌బీఐ ఈ రుణాలపై వడ్డీని సంపాదిస్తుంది. ఎల్‌ఏఎఫ్ మాదిరిగానే మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎంఎస్ఎఫ్) ద్వారా బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి కొంచెం అధిక వడ్డీ రేటుతో అదనపు నిధులను పొందడానికి అనుమతిస్తుంది. లిక్విడిటీ నిర్వహణ కోసం ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేసి విక్రయిస్తుంది. దీన్ని ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ (ఓఎంఓ) అంటారు. లిక్విడిటీ నియంత్రణ దీని ప్రాథమిక లక్ష్యం అయితే, ఈ లావాదేవీలు వడ్డీని సమకూరుస్తాయి.



## 2000 కంటైనర్లలో రొయ్యలు..
# ఎక్కడకు వెళ్తున్నాయంటే..

**అమెరికాకు రొయ్యలు సరఫరా చేసేందుకు భారత సీఫుడ్ ఎగుమతిదారులు సిద్ధమవుతున్నారు. అమెరికా ప్రతీకార సుంకాల విధింపునకు బ్రేక్ పడడమే ఇందుకు కారణమని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. టారిఫ్‌లను 90 రోజులపాటు నిలిపేస్తున్నట్లు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఎగుమతిదారులకు ఉపశమనం కలిగించినట్లయింది. దాంతో సుమారు రెండు వేల కంటైనర్ల రొయ్యలు ఎగుమతికి సిద్ధంగా ఉన్నాయి.**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై విధించిన పరస్పర సుంకాలను కొంతకాలంపాటు నిలిపేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. భారత్‌పై విధించిన 26 శాతం పరస్పర సుంకాన్ని నిలిపివేసి గతంలో ఉన్న 10 శాతాన్ని అమలు చేస్తుండడంతో ఎగుమతులు ఊపందుకున్నాయి. ప్రధానంగా భారత సీఫుడ్ ఎగుమతిదారులు 35,00040,000 టన్నుల రొయ్యలను అమెరికాకు ఎగుమతి చేయడానికి సిద్ధమవుతున్నారని పరిశ్రమ అధికారులు సోమవారం తెలిపారు. సుంకాల భయాలతో నిలిపివేసిన ఎగుమతులను ప్రాసెస్ చేస్తున్నట్లు సీఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ కేఎన్ రాఘవన్ తెలిపారు. సుమారు 2,000 కంటైనర్ల రొయ్యలు ఇప్పుడు ఎగుమతికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

అమెరికా దాటికి 145 శాతం సుంకాన్ని ఎదుర్కొంటున్న చైనా మినహా అన్ని దేశాలపై ప్రతీకార టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపేశారు. దాంతో భారత్‌పై 10 శాతం సుంకాలు అమలవుతుండడంతో ప్రస్తుతం ఎగమతులు ఊపందుకున్నాయి. అమెరికాకు భారత రొయ్యల ఎగుమతులపై 17.7 శాతం కస్టమ్స్ సుంకం ఉండగా, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ 5.7 శాతం, యాంటీ డంపింగ్ డ్యూటీ 1.8 శాతంగా ఉంది. పరిమాణం, విలువ రెండింటిలోనూ యూఎస్‌కు భారతదేశం అతి పెద్ద రొయ్యల మార్కెట్‌గా ఉంది. సుంకాల భయాలున్నా ఆర్డర్లు తగ్గలేదని అసోసియేషన్ తెలిపింది. 202324 ఆర్థిక సంవత్సరంలో భారత్ 2.7 బిలియన్ డాలర్ల విలువైన రొయ్యలను అమెరికాకు ఎగుమతి చేసింది.



## ఫోక్స్‌వ్యాగన్ కొత్త కారు లాంచ్
# ధర ఎంతంటే?

**ఫోక్స్‌వ్యాగన్ తన టిగువాన్ ఆర్ లైన్‌ను దేశీయ మార్కెట్లో రూ. 49 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో లాంచ్ చేసింది. 2023లో ప్రపంచవ్యాప్తంగా అరంగేట్రం చేసిన తర్వాత భారతదేశానికి వచ్చిన కొత్త తరం టిగువాన్ ఈ ఆర్-లైన్. ఇది సీబీయూ మార్గం ద్వారా దేశానికీ దిగుమతి అవుతుంది.**

అప్డేటెడ్ డిజైన్, సరికొత్త ఫీచర్స్ కలిగిన ఫోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్ లైన్.. పెర్సిమోన్ రెడ్, నైట్ షేడ్ బ్లూ, గ్రెనడిల్లా బ్లాక్, ఒనిక్స్ వైట్ మదర్ ఆఫ్ పెర్ల్, సిప్రెస్సినో గ్రీన్, ఓయిస్టర్ సిల్వర్ అనే ఆరు కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఇది క్లోజ్డ్ గ్రిల్, ముందు బంపర్ మీద ఎయిర్ డ్యామ్, షార్ప్ అల్లాయ్ వీల్స్, వెనుక భాగంలో కనెక్టెడ్ టెయిల్ ల్యాంప్ వంటివి పొందుతుంది.

ఫోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్ లైన్ 2.0లీటర్ TSI టర్బో పెట్రోల్ ఇంజిన్ ద్వారా 201 Bhp పవర్, 320 Nm టార్క్ అందిస్తుంది. ఇది 7 స్పీడ్ డ్యూయల్‌క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్స్ పొందుతుంది. ఇది ఆల్‌వీల్ డ్రైవ్‌తో లభిస్తుంది. ఇది 12.58 కిమీ/లీ మైలేజ్ అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. వాస్తవ ప్రపంచంలో మైలేజ్ కొంత తగ్గే అవకాశం ఉంది.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన విజయ్.. మరీ ఇంత సింపులేంటయ్యా!






**తమిళ హీరో విజయ్ 'జననాయగన్' మూవీతో సినిమాలకు గుడ్‌బై చెప్పనున్నాడు. ఓ పక్క ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటూనే అటు రాజకీయ నాయకుడిగానూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటున్నాడు. నేడు (ఏప్రిల్ 14) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చెన్నైలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించాడు.**

**సింపుల్‌గా..**

ఎటువంటి ఆడంబరం లేకుండా చిన్న కారులో నుంచి దిగి రోడ్డు పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకున్నాడు. కారు దగ్గరే చెప్పులు వదిలేసి చేతిలో పూలతో నడుచుకుంటూ వెళ్లి అంబేద్కర్ విగ్రహాన్ని పూలతో అలంకరించాడు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మందీమార్బలం లేకుండా, ఎటువంటి హడావుడి చేయకుండా తన పనేదో తను చేసుకుపోయిన విజయ్ వ్యవహార తీరుపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. మా హీరో అంత సింపుల్‌గా ఎవరూ ఉండరని కామెంట్లు చేస్తున్నారు.

**సినిమా**

విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ఈయన చివరగా ద గోట్ సినిమాలో నటించాడు. ప్రస్తుతం జననాయగన్ మూవీ చేస్తున్నాడు. హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. శృతి హాసన్ అతిథి పాత్రలో కనిపించనుంది. ఇది భగవంత్ కేసరి మూవీకి రీమేక్ అని తెలుస్తోంది. భగవంత్ కేసరిలో శ్రీలీల పోషించిన పాత్రను తమిళంలో మమిత బైజు చేయనున్నట్లు సమాచారం. ఈ మూవీని వచ్చే ఏడాది జనవరి 9న రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు.

# కొత్త చిత్రానికి సిద్ధమవుతున్న కమల్.. దర్శకులు ఎవరంటే..?




చిత్ర జయాపజయాలతో పనిలేకుండా కథలో వైవిధ్యం ఉంటే అందుకు ఓకే చెప్పే నటుడు కమలహాసన్. కాగా ఇటీవల విక్రమ్ చిత్రంతో బ్లాక్ బస్టర్ కొట్టిన ఈయన నిర్మాతగాను అమరన్ చిత్రంతో మరో ఘనవిజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం మణిరత్నం దర్శకత్వంలో థక్ లైఫ్ చేశారు. నటుడు శింబు ముఖ్యపాత్రను పోషించిన ఇందులో త్రిష నాయకిగా నటించారు. ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటుంది. థక్ లైఫ్ చిత్రం జూన్ 5వ తేదీన తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది.

నాయకన్ (నాయకుడు) తర్వాత మణిరత్నం, కమలహాసన్ కాంబోలో రూపొందుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనడం సహజమే. కాగా నటుడు కమలహాసన్ తాజాగా తన 237వ చిత్రానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం ద్వారా ప్రముఖ ఫైట్ మాస్టర్ల ద్వయం అన్ అన్బరివ్‌ను దర్శకులుగా పరిచయం చేస్తున్నారు. ఇది పూర్తిగా యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఉంటుందని సమాచారం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం కమలహాసన్ ప్రత్యేకంగా అమెరికా వెళ్లి ఏఐ టెక్నాలజీని నేర్చుకోవడం మరొక విశేషం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.

దీనిని కమలహాసన్ తన రాజ్ కమల్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా కమలహాసన్ దర్శకుల ద్వయం అన్బరివ్‌తో కలిసి ఉన్న ఫోటోను తన ఎక్స్ మీడియాలో పోస్ట్ చేశారు అందులో కేహెచ్ 237 అని పేర్కొన్నారు. ఈ చిత్ర షూటింగ్ ఈ నెలాఖరున పూజ కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిసింది. దీంతో ఈ సంచల చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెలువడే అవకాశం ఉంది. కాగా ఈ చిత్రం తరువాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో మరో చిత్రం చేయబోతున్నట్లు సమాచారం.



# పెళ్లి టాపిక్.. క్లారిటీ ఇచ్చిన తమన్నా

హీరోయిన్లు ప్రేమపెళ్లి విషయంలో ఆచితూచి అడుగులేస్తుంటారు. త్వరగా పెళ్లి చేసుకుంటే కెరీర్ ముగిసిపోతుందేమోనని భయం, కొన్నిసార్లు బ్రేకప్ వల్ల కూడా పెళ్లి చేసుకోవడం చాలా లేటు చేస్తుంటారు. మొన్నీమధ్య బ్రేకప్ అయిన తమన్నాని ఇప్పుడు పెళ్లి గురించి అడిగితే ఏం సమాధానమిచ్చిందో తెలుసా?

దాదాపు 20 ఏళ్లుగా నటిగా కొనసాగుతున్న తమన్నా.. దక్షిణాదితో పాటు హిందీలోనూ సినిమాలుఐటమ్ సాంగ్స్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంది. గత రెండేళ్లుగా నటుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉందని తెగ రూమర్స్ వినిపించాయి. అందుకు తగ్గట్లు కలిసి చాలాసార్లు కనిపించారు.

మరి ఏమైందో ఏమో గానీ కొన్నిరోజుల క్రితం వీళ్ల బ్రేకప్ న్యూస్ బయటకొచ్చింది. అది నిజమేనని కొన్ని సంఘటనల ద్వారా క్లారిటీ వచ్చింది. తాజాగా ఓదెల 2 సినిమా ప్రమోషన్లలో భాగంగా తమన్నాని పెళ్లెప్పుడు అని అడిగితే.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పింది.

తమన్నా ప్రస్తుత వయసు 35 ఏళ్లు. మరి ప్రస్తుతానికి పెళ్లి ఆలోచన లేదని చెప్పిందా? లేదంటే మొత్తానికి ఒంటరిగా ఉండిపోతుందా అని అభిమానులు



# ఫ్యాషన్ షోకు పిల్లాడిని తీసుకొస్తావా? నటాషాపై విమర్శలు..

**నటాషా స్టాంకోవిచ్ .. హిందీలో పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేసింది. 2019లో వచ్చిన ద బాడీ మూవీలో జలక్‌దిక్‌లాజా రీలోడెడ్ పాటలో చివరిసారిగా మెరిసింది. తర్వాత మరే సినిమా సాంగ్‌లోనూ కనిపించనేలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం తరచూ తన పేరు వినిపిస్తూనే ఉంది. కారణం.. భర్త, క్రికెటర్ హార్దిక్ పాండ్యాతో విడిపోవడమే! గతేడాది వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు. ఆ మధ్య నటాషా.. తన కుమారుడిని తీసుకుని కొన్నాళ్లు సెర్బియాలో ఉండి వచ్చింది.**

**నటాషా రీఎంట్రీ?**

తాజాగా ముంబైలో బాంబేటైమ్స్ నిర్వహించిన ఫ్యాషన్ వీక్‌కు హాజరైంది. మోడల్‌గా ర్యాంప్ వ్యాక్ కూడా చేసింది. ఈ కార్యక్రమం అనంతరం నటాషా మాట్లాడుతూ.. సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేయాలనుందని.. ఆ దిశగా ఏమైనా చర్చలు జరుగుతాయేమో చూడాలి అని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇకపోతే నటాషా ర్యాంప్ వాక్ చేస్తుంటే.. మోడల్, ఫిట్‌నెస్ కోచ్ అలెగ్జాండర్.. అగస్త్యను ఆడిస్తున్న వీడియో సైతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన జనాలు.. పిల్లాడిని తీసుకెళ్లే ప్లేస్ అది కాదని కామెంట్లు చేస్తున్నారు.


**మోడల్‌గా కెరీర్ ఆరంభం..**

సెర్బియాకు చెందిన నటాషా.. మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. పలు వాణిజ్య ప్రకటనల్లో మెరిసింది. సత్యాగ్రహ్ సినిమాలో అయ్యో జీ అనే స్పెషల్ సాంగ్‌తో వెండితెరపై అడుగుపెట్టింది. అనంతరం హిందీ బిగ్‌బాస్ ఎనిమిదో సీజన్‌లోనూ పాల్గొంది. కాకపోతే నెల రోజులకే ఎలిమినేట్ అయింది. బిగ్‌బాస్ ద్వారా వచ్చిన గుర్తింపుతో మరిన్ని అవకాశాలు వచ్చాయి.

**ఐటం సాంగ్స్‌తో ఫేమస్**

ప్రైవేట్ సాంగ్స్‌తో పాటు సినిమాలో ఐటం సాంగ్స్ చేసుకుంటూ పోయింది. 2016లో 7 హవర్స్ టు గో అనే సినిమాలో పోలీస్‌గా నటించింది. ఎక్కువగా డ్యాన్స్‌తో మెస్మరైజ్ చేసే నటాషా నాచ్ బలియే 9 రియాలిటీ షోలో పాల్గొంది. ఈ షోలో నటుడు అలీగోనీతో కలిసి జంటగా పార్టిసిపేట్ చేసింది. ఈ జోడీ ఫినాలే వరకు చేరుకుని థర్డ్ రన్నరప్స్‌గా నిలిచింది. 2020లో ఫ్లెష్ అనే వెబ్ సిరీస్‌లో యాక్ట్ చేసింది.

# శ్రీలీలతో పోలిక.. ఇచ్చిపడేసిన నిధి అగర్వాల్



**సెలబ్రిటీలు పబ్లిక్ ఫిగర్స్. అందుకే పలువురు నెటిజన్లు.. హీరోహీరోయిన్లపై అప్పుడప్పుడు నోటికొచ్చిన కామెంట్స్ చేస్తుంటారు. అయితే ఇలాంటి వాటిని సదరు నటీనటులు పెద్దగా పట్టించుకోరు. ఒకవేళ పట్టించుకుంటే మాత్రం కాస్త గట్టిగానే ఇచ్చేస్తుంటారు. హీరోయిన్ నిధి అగర్వాల్.. ఇప్పుడు ఓ కుర్రాడికి అలానే కౌంటర్ ఇచ్చింది.**

**ఏం జరిగిందంటే?**

నిధి అగర్వాల్ గురించి ఓ ట్విటర్ పేజీలో పోస్ట్ పెట్టగా.. దీనికి స్పందించిన ఓ నెటిజన్ ఈమెని శ్రీలల పోలుస్తూ వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశాడు. 2021లో వచ్చిన శ్రీలీల 20కి పైగా సినిమాలు చేసింది. 'ఇస్మార్ట్ శంకర్' తర్వాత నిధి ఏం చేసింది? ఎన్ని మూవీస్ చేసింది? అని అన్నాడు.

ఈ ట్వీట్ పై స్వయంగా స్పందించిన నిధి అగర్వాల్.. సదరు నెటిజన్ కి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేసింది. 'ఇస్మార్ట్ శంకర్ తర్వాత హీరో మూవీ చేసింది. తమిళంలో మూడు మూవీస్ చేసింది. హరిహర వీరమల్లుకి సంతకం చేసింది. మంచి స్క్రిప్ట్ లు అనుకున్న వాటికే సంతకం చేస్తున్నా. అందుకు టైమ్ తీసుకుంటున్నాను. కొన్నిసార్లు నా నిర్ణయం తప్పయి ఉండొచ్చు. కానీ మంచి సినిమాలు చేయాలనేది నా అభిప్రాయం. వరసగా సినిమాలు చేయాలనే తొందరేం లేదు. ఈ ఇండస్ట్రీలోనే ఉండాలనుకుంటున్నా. కాబట్టి బ్రదర్.. నా గురించి నువ్వేం బాధపడకు' అని చెప్పుకొచ్చింది.

నిధి అగర్వాల్ బాగానే కౌంటర్ చేసింది. కానీ సదరు నెటిజన్ అన్నదాంట్లోనూ కాస్త నిజముంది. ఎందుకంటే ఇస్మార్ట్ శంకర్ తప్పితే నిధి అగర్వాల్ కెరీర్ లో చెప్పుకోదగ్గ మూవీ లేదు. పవన్ తో హరిహర వీరమల్లు, ప్రభాస్ తో రాజాసాబ్ చేసింది గానీ వీటిపై ఎవరికీ పెద్దగా అంచనాల్లేవు. అటు శ్రీలీల కూడా సినిమాలైతే చేస్తోంది గానీ దాదాపు ఫ్లాప్ అవుతున్నాయి.

# కొత్త లుక్‌లో మిల్కూరి గంగవ్వ.. అట్లుంటది మరి మనతోని!





**గంగవ్వ .. ఎరుకనే కదా! అమాయకత్వం, బోలాతనం, గడబిడ మాట్లాడే వైఖరితో అందరికీ సుపరిచితమైంది. యూట్యూబ్ ఆమెను అందరికీ చేరువ చేసింది. తెలంగాణ యాసతో ఆమె మాట్లాడుతుంటే మనింట్లో బామ్మ ముచ్చటచెప్పినట్లే ఉంటది. మై విలేజ్ షో ద్వారా నేషనల్ కాదు ఇంటర్నేషనల్ లెవల్‌లో ఫేమస్ అయింది. ఆ మధ్య తెలుగు బిగ్‌బాస్ నాలుగో సీజన్‌లోనూ పాల్గొని తన హుషారుతో అందర్నీ నవ్వించింది.**

**గంగవ్వ కొత్త లుక్**

ప్రస్తుతం మళ్లీ యూట్యూబ్‌లో వీడియోలు చేస్తున్న ఆమె తాజాగా కొత్త లుక్‌తో అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది. ఈ మధ్య హైదరాబాద్ వచ్చిన ఆమె బిగ్‌బాస్ 5 విన్నర్ వీజే సన్నీ ప్రారంభించిన టీబీసీ సెలూన్‌కు వెళ్లింది. ఇంకేముంది.. సన్నీ దగ్గరుండి గంగవ్వ జుట్టు కడిగించి, దానికి నల్ల రంగు వేయించాడు. పనిలో పనిగా కొత్త హెయిర్ స్టైల్ కూడా ట్రై చేసింది గంగవ్వ. జుట్టు స్ట్రెయిటినింగ్ చేయించుకుని వదిలేసింది. అవసరమైతే తలకు నూనెంటకుండా ఈ హెయిర్ స్టైల్‌ను ఇలాగే కంటిన్యూ చేస్తానంది. కాలికి పెడిక్యూర్ కూడా చేయించుకుంది.

**సినిమాలు**

ఫైనల్‌గా గంగవ్వ కొత్త లుక్ చూసిన అభిమానులు భలే ఉందని కామెంట్లు చేస్తున్నారు. గంగవ్వ యూట్యూబ్ స్టార్ కాకముందు ఓ వ్యవసాయ కూలీ. తనకు ముగ్గురు పిల్లలు. రెక్కల కష్టంతో ముగ్గురు పిల్లల పెళ్లి చేసింది. మలి వయసులో యూట్యూబర్‌గా మారడమే కాకుండా సినిమాల్లోనూ అడుగుపెట్టింది. మల్లేశం, ఇస్మార్ట్ శంకర్, లవ్ స్టోరీ, ఇంటింటి రామాయణం, స్వాగ్, గేమ్ ఛేంజర్ వంటి పలు చిత్రాల్లో నటించింది.



## సర్.. మీరు వెళ్లొద్దు.. వాళ్లే వస్తారు..
# ద్రవిడ్‌తో కోహ్లీ

**రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ అనంతరం విరాట్ కోహ్లీ చేసిన అభ్యర్థనను టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ తిరస్కరించారు.**

ఐపీఎల్ 2025లో భాగంగా ఆదివారం రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బెంగళూరు 17.3 ఓవర్లలో 175 పరుగులు చేసి విజయం సాధించింది. ఆట ముగిసిన అనంతరం మైదానంలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అభ్యర్థనను టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ తిరస్కరించారు.

మ్యాచ్ ముగిసిన అనంతరం ఇరు జట్లు కరచాలనం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా వ్యవహరిస్తున్న రాహుల్ ద్రవిడ్ ఊత కర్రల సాయంతో ఆటగాళ్ల వైపు కదిలారు. ఇది గమనించిన విరాట్ కోహ్లీ ఆయనను అటువైపుగా వెళ్లవద్దని కోరాడు. ఆటగాళ్లు మీ వద్దకే వస్తారని ఇబ్బంది పడుతూ వెళ్లొదని సూచించాడు. అయితే.. కోహ్లీ చేసిన అభ్యర్థనను రాహుల్ సున్నితంగా తిరస్కరించి ముందుకు కదిలారు. ఈ క్రమంలోనే ఆర్సీబీ ఆటగాళ్లు ఆయన వద్దకు చేరుకుని కరచాలనం చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

**దిల్లీని దెబ్బకొట్టి.. ముంబయిని గెలిపించిన 'కర్ణ'డు!**

''నిజంగా ఆయన వ్యక్తిత్వం ఎంతో గొప్పది''.. ''ఇలాంటి కోచ్ దొరకడం రాజస్థాన్ రాయల్స్ అదృష్టం''.. ''గాయాన్ని లెక్క చేయకుండా తన జట్టుకు ఎంతో మద్దతుగా ఉన్నారు.. రియల్లీ గ్రేట్''.. ''ఆయనో జెంటిల్‌మ్యాన్'' అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. కాగా.. గత నెలలో క్రికెట్ ఆడే సమయంలో రాహుల్ ద్రవిడ్ ఎడమ కాలికి పెద్ద గాయమైంది. సరిగా నడవలేని పరిస్థితిలో ఉన్నా.. తన కారణంగా జట్టు నష్టపోకూదనే ఉద్దేశంతో ఆయన ప్రాక్టీస్ గ్రౌండ్‌కు వచ్చాడు. ఊత కర్రల సాయంతో ఆయన మైదానంలో అడుగుపెట్టారు.

## లఖ్‌నవూతో మ్యాచ్‌లో రిటైర్డ్ ఔట్..
## కోచ్‌కు ఏం చెప్పానంటే? : తిలక్ వర్మ

**ఐపీఎల్ 2025లో భాగంగా లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మను ముంబయి ఇండియన్స్ రిటైర్డ్ ఔట్‌గా వెనక్కి రప్పించింది. దీంతో ముంబయి మేనేజ్‌మెంట్‌పై విమర్శలు రాగా.. తిలక్ తాజాగా స్పందించాడు.**



ఐపీఎల్ 2025లో ముంబయి ఇండియన్స్ బ్యాటర్ తిలక్ వర్మ అదరగొడుతున్నాడు. గత రెండు మ్యాచ్‌ల్లో (బెంగళూరు, దిల్లీ క్యాపిటల్స్) అర్ధ సెంచరీలు బాదాడు. అంతకుముందు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మాత్రం దూకుడుగా ఆడలేకపోయాడు. 23 బంతుల్లో 25 పరుగులు చేశాడు. తిలక్ ను రిటైర్డ్ ఔట్‌గా పంపి బదులుగా మిచెల్ శాంట్నర్‌ను ఆడించినా ముంబయికి ఓటమి మాత్రం తప్పలేదు. ఆ మ్యాచ్‌లో ముంబయి 12 పరుగుల తేడాతో ఓడింది. ఎన్నోసార్లు ముంబయిని గెలిపించిన తిలక్‌ను రిటైర్డ్ ఔట్‌గా పంపడంపై విమర్శలొచ్చాయి. ఆదివారం దిల్లీతో జరిగిన మ్యాచ్‌లో తిలక్ 33 బంతుల్లో 59 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన తిలక్.. లఖ్‌నవూతో మ్యాచ్‌లో రిటైర్డ్ ఔట్ కావడంపై స్పందించాడు. జట్టు ప్రయోజనం గురించి ఆ నిర్ణయం తీసుకుని ఉంటారని పేర్కొన్నాడు.

'ఇది పెద్ద విషయం కాదు. జట్టు ప్రయోజనం కోసం వారు ఆ నిర్ణయం తీసుకున్నారని నేను అనుకుంటున్నాను. కాబట్టి, సానుకూలంగా తీసుకున్నాను. ప్రతికూలంగా ఆలోచించలేదు. ఈ విషయం గురించి బయటి వ్యక్తులు ఎలా ఆలోచిస్తారనేది కీలకమైనది. నేను మాత్రం దీనిని సానుకూలంగానే తీసుకున్నా. నేను ఎక్కడ బ్యాటింగ్ చేసినా సౌకర్యంగా ఉండాలనుకుంటున్నాను. నన్ను ఎక్కడ ఆడించాలనే దాని గురించి చింతించొద్దని కోచ్, ఇతర సపోర్టింగ్ స్టాఫ్‌కు చెప్పా. ఏ స్థానంలో ఆడినా నా బెస్ట్ ఇస్తానని వివరించా' అని తిలక్ వర్మ అన్నాడు.

మరోవైపు.. ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శన చేస్తోన్న ముంబయి ఇండియన్స్.. ఆదివారం దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 12 పరుగుల తేడాతో గట్టెక్కింది. 206 పరుగుల లక్ష్యఛేదనలో తొలుత దిల్లీ విజయం సాధించేలా కనిపించినా.. ముంబయి బౌలర్లు పుంజుకున్నారు. చకాచకా వికెట్లు పడగొట్టి దిల్లీని 193 పరుగులకు ఆలౌట్ చేశారు. దీంతో ముంబయి ఈ సీజన్‌లో రెండో విజయాన్ని అందుకుంది.

## రిషభ్ పంత్ అర్ధశతకం..
## చెన్నై సూపర్ కింగ్స్ లక్ష్యం 167

**ఐపీఎల్ 2025లో భాగంగా లఖ్‌నవూ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్ ముగిసింది.**



**లఖ్‌నవూ:** ఐపీఎల్ 2025లో భాగంగా లఖ్‌నవూ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. లఖ్‌నవూ కెప్టెన్ రిషభ్ పంత్ (63; 49 బంతుల్లో 4 ఫోర్లు 4 సిక్స్‌లు) అర్ధశతంతో రాణించాడు. మిచెల్ మార్ష్ (30), ఆయుష్ బదోనీ (22) ఫర్వాలేదనిపించారు. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా 2, పతిరన 2, ఖలీల్ అహ్మద్, అన్షుల్ చెరో వికెట్ తీశారు.

## చెన్నై వరుస పరాజయాలకు బ్రేక్..
# లఖ్‌నవూపై విజయం

**లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో చెన్నై వరుస పరాజయాలకు బ్రేక్ పడింది.**









**లఖ్‌నవూ:** ఐపీఎల్ 18 లో చెన్నై సూపర్ కింగ్స్ వరుస పరాజయాలకు బ్రేక్ పడింది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జరిగిన మ్యాచ్‌లో ధోనీ సేన 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. కెప్టెన్ రిషబ్ పంత్ (63) అర్ధశతకంతో అలరించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చెన్నై 19.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సీఎస్కే బ్యాటర్లలో శివమ్ దూబె (43*; 37 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), రచిన్ రవీంద్ర (37), షేక్ రషీద్ (27) పరుగులు చేశారు. చివర్లో ధోనీ (26*; 11 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌లు) విలువైన ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. లఖ్‌నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్ 2, అవేశ్ ఖాన్, మార్క్రమ్, దిగ్వేశ్ ఒక్కో వికెట్ తీశారు.

తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూకు తొలి ఓవర్లోనే షాక్ తగిలింది. ఖలీల్ బౌలింగ్‌లో చివరి బంతికి మార్క్రమ్ (6) క్యాచ్ ఔటయ్యాడు. నాలుగో ఓవర్లో హిట్టర్ పూరన్ (8) అన్షుల్ కంబోజ్‌కు వికెట్ల ముందు దొరికిపోయాడు. ఈ దశలో మరో ఓపెనర్ మిచెల్ మార్ష్ (30: 25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు)తో జట్టు కట్టిన రిషబ్ పంత్ (63: 49 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఖలీల్ వేసిన ఐదో ఓవర్‌లో మార్ష్ వరుసగా ఫోర్, సిక్స్ బాదడంతో లఖ్‌నవూ ఇన్నింగ్స్‌కు కాస్త ఊపు వచ్చింది. మరో వికెట్ పడకుండా వీరు జాగ్రత్తగా ఆడారు. అయితే పదో ఓవర్లలో 73 పరుగుల వద్ద ఈ జోడీని జడేజా విడదీశాడు. మిచెల్ మార్ష్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఆయుష్ బదోనీ (22: 17 బంతుల్లో 1 ఫోర్లు, 2 సిక్స్‌లు), అబ్దుల్ సమద్ (20: 11 బంతుల్లో 2 సిక్స్‌లు)తో కలిసి రిషబ్ విలువైన ఇన్నింగ్స్‌లు నిర్మించాడు. 15 ఓవర్లకు ఆ జట్టు 109/4 నిలిచిన లఖ్‌నవూ.. చివరి ఐదు ఓవర్లలో 57 పరుగులు చేసింది. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా 2, పతిరన 2, ఖలీల్ అహ్మద్, అన్షుల్ చెరో వికెట్ తీశారు.

## పార్క్ హయత్ హోటల్‌లో అగ్నిప్రమాదం..
# సన్‌రైజర్స్ టీమ్‌కు తప్పిన ముప్పు

**హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుకుంది. హోటల్ మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సిబ్బంది, అతిథులు భయాందోళనకు గురయ్యారు. అయితే ఇదే హోటల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బస చేస్తోంది.**




ఈ ప్రమాద సమయంలో ఎస్ఆర్‌హెచ్ టీమ్ సభ్యులు హోటల్‌లోనే ఉన్నారు. ప్రమాద విషయం తెలిసి ప్లేయర్లు, సపోర్టింగ్ స్టాఫ్ అక్కడి నుంచి ప్రత్యేక బస్సులో వెళ్లిపోయారు. ఇక సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హోటల్ కు చేరుకుని పొగలను అదుపు చేశారు.

- మొదటి అంతస్తులో విద్యుత్ వైర్లు కాలడంతోనే ప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 17న వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్ తలపడనుంది.
- ఈ మ్యాచ్ కోసం సన్‌రైజర్స్ టీమ్ సోమవారం సాయంత్రం ముంబైకి బయలు దేరాల్సి ఉంది. కానీ అంతలోనే ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో కాస్త ముందుగానే ఎస్ఆర్‌హెచ్ టీమ్ చెక్ అవుట్ చేసింది.
- ఈ ఏడాది సీజన్‌లో సన్‌రైజర్స్ టీమ్ కాస్త తడబడుతోంది. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో రెండు విజయాలు మాత్రమే సాధించింది. అయితే ఆఖరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై మాత్రం రికార్డు విజయాన్ని ఎస్ఆర్‌హెచ్ అందుకుంది. 245 పరుగుల లక్ష్యాన్ని మరో 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ(141) భారీ సెంచరీతో చెలరేగాడు.

